**2005 నుండి భారతదేశంలో 1 మిలియన్ చిన్నపిల్లల మరణాలు నివారించబడ్డాయి, నూతన అధ్యయన సారాంశం ఇలా ఉంది: చిన్నపిల్లలు మరణించిన ప్రాంతంలో 1 లక్ష గృహాలలో ఇంటర్వ్యూలతో మిలియన్ మరణలా అధ్యయనంలో పరిశోధన అనేది ఒక భాగం**

<u>కఠినమైన నిషేధాజ్ఞ</u>, ఢిల్లీ సమయం ఉదయం 4 వరకు, సెప్టెంబరు 20, 2017

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్, 20, 2017— ఈరోజు ప్రచురించబడిన కొత్త పరిశోధన ప్రకారం, భారతదేశంలో 2005 నుండి, ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న చిన్నపిల్లలలో న్యుమోనియా, అతిసారం, ధనుర్వాతం మరియు తట్టు వ్యాధుల నుండి మరణాలని గణనీయంగా తగ్గించడం ద్వారా సుమారుగా 1 మిలియన్ (10 లక్షల) మరణాలను నివారించింది.

ఒకవేళ చిన్నపిల్లల ఆరోగ్యంతో జాతీయ పురోగతి సమన్వయపరచబడి ఉంటే, దానికి రెట్టింపు సంఖ్యలో కాపాడబడి ఉండేవారని, సెంటర్ ఫార్ గ్లోబల్ హెల్త్ రీసెర్చ్ ఇండియా ఫౌండేషన్ హెడ్ మరియు సెయింట్ మైకేల్ హాస్పిటల్, యూనివర్సిటీ ఆఫ్ టొరొంటో లో ప్రొఫెసర్ అయిన శ్రీ ప్రభాత్ ఝా గారు, ద లేన్సెట్ అనే ఈరోజు సంచికలో, అన్నారు.

గతంలో అమ్మాయి-అబ్బాయి మరణాల మధ్య అంతరాన్ని గమనించినట్లయితే అమ్మాలు మరణించు సంఖ్య బాగా తగ్గిపోయిందని ప్రొఫెసర్ ఝా గారు అన్నారు. 2015 లో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న అబ్బాయిలు మరియు అమ్మాయిల మరణాల సంఖ్య దాదాపు సమానంగా ఉంది.

ప్రపంచంలోనే ముందస్తు మరణాల అతి పెద్ద అధ్యయనాలలో ఒకటైన మిలియన్ మరణాల అధ్యయంలో ఈ పరిశోధన ఒక భాగం. భారతదేశంలో, చాలావరకు మరణాలు, ఇంటివద్దే, ఎలాంటి వైద్య సహాయం లేకుండానే జరుగుతున్నాయి. భారతదేశంలోని వందల కొద్దీ ప్రత్యేక శిక్షణ పొందిన జనాభాలెక్కల సిబ్బంది, 2001 మరియు 2013 మధ్య, ఈ మరణాల గురించి 1.3 మిలియన్ కంటే ఎక్కువ (13 లక్షల) ఇళ్ళను సందర్శించి కుటుంబ సభ్యులను ఇంటర్వ్యూ చేసారు. మరణానికి గల అత్యంత సమీప కారణాన్ని నిరూపించుటకు ఇద్దరు వైద్యులు ఈ "మౌఖిక శవపరీక్షలను" స్వతంత్రంగా పరీక్షించారు.

"తలుపులు తట్టి, తల్లిదండ్రులతో మీరు మాట్లాడితే మీకు సత్యం తెలుస్తుంది," అని లక్నోలోని కింగ్ జార్జ్ మెడికల్ కాలేజ్ నుండి సహ-రచయిత, ప్రొఫెసర్ షల్లీ అస్వస్థి గారు అన్నారు. "మేము చిన్నపిల్లలు మరణించిన, 100,000 (1 లక్ష) ఇళ్ల తలుపు తట్టాము. ఇవి చాలా విశ్వసనీయమైన గణాంకాలు. ఒకవేళ ఆరోగ్య వ్యవస్థ ఈ కుటుంబాల పట్ల విఫలమై ఉంటే, వారు మీకు దాని గురించి చెబుతారు."

(ఒక నెల కంటే తక్కువ వయస్సు గల శిశువుల) మరణ రేట్లలో 3.3 శాతం వార్షిక తగ్గుదల ఉందని మరియు ఒకటి నుండి 59 నెలల వయస్సు గల వారిలో 5.4 శాతం తగ్గుదల ఉందని అధ్యయనం ద్వారా తెలియజేయబడింది. 2005 నుండి ఈ తగ్గుదల పెరగడం ప్రారంభించి, 2010 మరియు 2015 మధ్య ఇంకా వేగవంతం అయింది. మరియు పట్టణ ప్రాంతాలు మరియు ధనవంత రాష్ట్రాలలో ప్రతి 1,000 పుట్టుకలకు, శిశువుల మరణాలు, 2000 లో 45 గా ఉండగా 2015 లో 27 కు పడిపోయాయి.ఒకటి నుండి 59 నెలల వయస్సున్న పిల్లల మరణ రేటు 45.2 నుండి 19.6 కు పడిపోయింది.

మరణానికి గల కారణాలను గమనించినట్లైతే, ప్రసూతి ధనుర్వాతం మరియు తట్టు నుండి మరణ రేట్లు కనీసం 90 శాతానికి పడిపోయాయి, ప్రసూతి అంటువ్యాధి మరియు పుట్టుక ప్రమాద రేట్లు 66 శాతం కంటే ఎక్కువగా పడిపోయాయి. ఒకటి నుండి 59 నెలల వయస్సు గల చిన్నపిల్లలో, న్యుమోనియా మరియు అతిసారం నుండి సంభవించిన మరణరేట్లు, 60 శాతం కంటే ఎక్కువగా పడిపోయాయి.

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం, సుమారు 6 మిలియన్ (60 లక్షలు) చిన్నపిల్లలు మరణిస్తున్నారు మరియు ఈ సంఖ్యను తగ్గించడంలోని పురోగతి, అనేది ఎక్కువగా భారతదేశంపై ఆధారపడింది, ఎందుకంటే భారతదేశంలో సుమారు ఐదవ వంతు మరణాలు (2015లో 1.2 మిలియన్ [12 లక్షలు] మరణాలు) సంభవించాయి. భారతదేశంలో 2000 నుండి 2015 వరకు మొత్తం 29 మిలియన్ (2.9 కోట్లు)మంది చిన్నపిల్లలు మరణించారు. 2000 నుండి మరణ రేట్లు నిరంతరంగా మారకుండా ఉన్నట్లయితే, మొత్తంగా సుమారు 39 మిలియన్ చిన్నపిల్లలు మరణించి ఉండవచ్చు.

గడచిన దశాబ్దంలో భారత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కొరకు సాంప్రదాయకంగా తక్కువగా ఖర్చుపెట్టడం అనే అంశాన్ని పరిశీలించి దానిని పెంచిందని, రచయితలు గమనించారు. మహిళలు తమ కాన్పులను ఆసుపత్రిలోనే నిర్వహించుకునేట్లుగా మరియు శిశువులకు తట్టు టీకాల రెండవ మోతాదు అందేట్లుగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని ఆవిష్కరించింది.

సహ-రచయిత ప్రొఫెసర్ రాజేష్ కుమార్ గారు, డీన్ (అకాడమిక్), పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడుకేషన్ అండ్ రీసర్చ్, చంఢీఘఢ్, ఇలా అన్నారు, "యునైటెడ్ నేషన్స్ లోని చిన్నపిల్లల మరణ రేట్ల యొక్క స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికల్లా పొందుటకు, భారత దేశం దేశంలోని ఒకటి నుండి 59 నెలల వయస్సున్న చిన్నపిల్లల ప్రస్తుత విక్షేప మార్గాన్ని తప్పనిసరిగా నిర్వహించాలి మరియు ప్రసూతి మరణాల తగ్గుదలను పెంచుకోవాలి."

ప్రసూతి మరణాల సంఖ్యను తగ్గించడానికి, ముందస్తు కాన్పుమరియు పుట్టిన బిడ్డలకు అతి తక్కువ బరువు ఉండడం అనే అంశాల ద్వారా కలిగే మరణాలను, ప్రత్యేకించి పేద రాష్ట్రాలలో తగ్గించడానికి సానుకూల ప్రయత్నాలు అవసరం, అని ఝా అన్నారు. ఈ రెండూ కూడా, బాగా సవరించుకోగల మాతృ మరియు పితృ కారకాలయిన, గర్భధారణ సమయంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, పోషకాలు, రక్తహీనత మరియు పొగాకు వినియోగం వంటివాటికి బలంగా అనుసంధామై ఉన్నాయి.

*ద ల్యాన్సెట్* కొరకు వ్యాఖ్యలు చేయునప్పుడు, బాంగ్లాదేశ్ మరియు టాంజానియా నుండి ప్రముఖ శాస్త్రవేత్తలు ఇలా వ్రాసారు, "భారతదేశంలోని మిలియన్ డెత్ స్టడీ అనేది, కీలక నమోదు వ్యవస్థలు ఇంకా సరిగాలేని ఇతరదేశాలకు ఒక మాదిరి."

ఈ అధ్యయనం, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రారంభమైంది, వీరి నమూనా నమోదు వ్యవస్థ 1971 నుండి జరుగుతోంది, మరియు భారతదేశానికి ఆవశ్యక మరణరేటు మరియు గర్భధారణ శక్తి సమాచారాన్ని అందిస్తోంది. మిలియన్ డెత్ స్టడీ అనేది ఎస్ ఆర్ ఎస్ లోపల అంతర్గతంగా నిర్వహించబడింది. మిలియన్ డెత్ స్టడీ కొరకు నేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్, డిసీజ్ కంట్రోల్ ప్రయారిటీస్ నెట్వర్క్, మాటెర్నల్ అండ్ చైల్డ్ ఎపిడెమియాలజీ ఎస్టిమేషన్ గ్రూప్ అండ్ యూనివర్శిటీ ఆఫ్ టోరొంటో ద్వారా నిధులు సమకూర్చబడ్డాయి. సిద్ధాంతం యొక్క విశ్లేషణ లేదా వివరణములలో నిధులు సమకూర్చువారికి ఎటువంటి పాత్ర లేదు.

**ప్రపంచ మాధ్యమ సంప్రదింపు**
లెస్లీ షెపర్డ్
మేనేజర్, మీడియా స్ట్రాటజీ
**ఫోన్**: +1 416-864-6094 **ఇమెయిల్**: ShepherdL@smh.ca
**సెయింట్ మైకేల్ హాస్పిటల్**

భారతీయ మాధ్యమ విచారణల కొరకు:
ప్రభా సతి
అసోసియేట్ డైరెక్టర్, సెంటర్ ఫార్ గ్లోబల్ హెల్త్ రీసర్చ్ ఇండియా ఫౌండేషన్, న్యూ ఢిల్లీ
ఫోన్: +91 9599916145 ఇమెయిల్: satip@smh.ca
ట్విట్టర్:@Cghr_org
www.cghr.org

**పత్రికా సమావేశము (ఆహ్వానం ద్వారా, ప్రభ సతిని సంప్రదించండి) సెప్టెంబరు 20, 2017, బుధవారం, ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు,** ద డోమ్, తాజ్ అంబాసడర్ హోటెల్ ద్వారా వివాంత, సుబ్రమణ్య భారతి మార్గ్ (ఖాన్ మార్కెట్ దగ్గర), న్యూ ఢిల్లీ

**ల్యాన్సెట్ అధ్యయన సారాంశము**
**నేపథ్యం:** భారతదేశంలో నిర్దిష్ట-కారణాలుగల ప్రసూతి (1 నెల కంటే తకువ వయస్సు) మరియు 1-59 నెలల మరణరేట్లలో మార్పుల యొక్క జనాభా నేపథ్య మరియు భౌగోళిక వివరాలు, చిన్నపిల్లల మరణాలు తగ్గించుటలో మరింత పురోగతికి మార్గనిర్దేశనం కాగలము. ఈ అధ్యయనంలో భారతదేశంలో 2000 మరియు 2015 మధ్యలో చిన్నపిల్లల నిర్దిష్ట-కారణాలతో సంభవించిన మరణాలలోని మార్పులను మేము నివేదిస్తాము.
**పద్ధతులు:** 2001 నుండి, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా వారు, భారతదేశంలో యాదృచ్ఛికంగా ఎంపికచేయబడిన సుమారు 7000 ప్రాంతాలలోని ఒక మిలియన్ కంటే ఎక్కువ ఇళ్ళలో మిలియన్ డెత్ స్టడీ (ఎండిఎస్) ను అమలు పరచారు. సుమారు 900 వైద్యేతర సర్వేయర్లు, ఈ ఇళ్ళలో సంభవించిన మరణాల కొరకు మౌఖిక విచారణలను చేపట్టారు. అభిప్రాయ భేదాలను తీర్మానించుట కొరకు ఒక ప్రామాణిక ప్రక్రియతో మరణ కారణాలను వర్గీకరించుటకు 404 శిక్షణపొందిన వైద్యులలో ఇద్దరికి ఒక్కొక్క క్షేత్ర నివేదికను యాదృచ్ఛికంగా కేటాయించారు. చిన్నపిల్లల మరణాల నిష్పత్తిని, 2001-13 కొరకు ఎండిఎస్ ను 2000-15 కొరకు జాతీయ జననాలు

మరియు మరణాల, యొక్క యుఎన్ వార్షిక అంచనాలతో (భారతదేశపు రాష్ట్రాల మరియు గ్రామీణ మరియు నగర ప్రాంతాల ప్రకారం వేరుచేయబడి) మేము సమ్మేళించాము. మేము 2000 మరియు 2015 మధ్య ప్రసూతి శిశువులలో మరియు ఒకటి నుండి 59 నెలల వయస్సు గల చిన్నపిల్లలలో, లింగ-నిర్దిష్ట మరియు కారణ-నిర్ధిష్ట మరణాలలో వార్షిక శాత మార్పును లెక్కించాము.

**విషయ తీర్మానాలు:** 2000 నుండి 2015 వరకు మరణ రేట్లలో సరాసరి వార్షిక తగ్గుదలలు, ప్రసూతి శిశువులలో 3.3% గానూ, 1-59 నెలల వయస్సు గల చిన్నపిల్లలలో 5.4% గానూ ఉన్నాయి. 2000 నుండి 2015 వరకు గల కాలంలో మరణరేట్లలో వార్షిక తగ్గుదలలు వేగంగా పెరిగాయి. ఎండిఎస్ లో దాదాపు 100,000 మరణాలు (ప్రసూతి శిశువులలో 52 252 మరణాలు మరియు 1-59 నెలల చిన్నపిల్లలలో 42 057 మరణాలు) సంభవించాయి. నిర్దిష్ట కారణాలను గమనిస్తే, ప్రతి 1000 జననాలకు, ప్రసూతి శిశువుల మరణాల రేటు, సంక్రమణాల ద్వారా, 2000 లో 11.9 నుండి 2015 కల్లా 4.0 శాతానికి అంటే 66% కు పడిపోయాయి మరియు శ్వాసావరోధం లేదా ఆఘాతం ద్వారా 2000 లో 9.0 నుండి 2015 లో 2.2 శాతానికి అంటే 76% కు పడిపోయాయి. ప్రతి 1000 జననాలకు, 1-59 నెలల వయస్సు గల చిన్నపిల్లల మరణాల రేటు, సంక్రమణాల ద్వారా, 2000 లో 11.2 నుండి 2015 లో 4.2 శాతానికి అంటే 63% కు పడిపోయాయి మరియు అతిసారం ద్వారా 2000 లో 9.4 నుండి 2015 లో 3.2 శాతానికి అంటే 66% కు (అమ్మాయి-అబ్బాయి అంతరం తగ్గిపోయింది) పడిపోయాయి. ప్రతి 1000 జననాలకు, ప్రసూతి శిశువుల మరణాల రేటు, ధనుర్వాతం ద్వారా, 2000 లో 0.6 నుండి 2015 లో 0.1 శాతానికి మరియు 1-59 నెలల వయస్సు గల చిన్నపిల్లల మరణాల రేటు, 2000 లో 3.3 నుండి 2015 కల్లా 0.3 శాతానికి పడిపోయాయి. ఇందుకు విపర్యంగా, పేద రాష్ట్రాలలో మరియు గ్రామీణ ప్రాంతాలలోని తక్కువ బరువున్న జననాల కొరకు మరణరేట్లు పెరిగాయి. 2000 నుండి 2015 వరకు 29 మిలియన్ల చిన్నపిల్లల సంచిత మరణాలు సంభవించాయి. 2005 నుండి 2015 వరకు వార్షిక తగ్గుదలలు (వరుసగా ప్రసూతి మరణాలలో 3.4% తగ్గుదల మరియు 1-59 నెలల వయస్సుగల పిల్లలలో 5.9% తగ్గుదల) మరియు 2000 నుండి 2005 వరకు గల వార్షిక తగ్గుదలల (ప్రసూతి మరణాలలో 3.2% తగ్గుదల మరియు 1-59 నెలల వయస్సుగల పిల్లలలో 4.5% తగ్గుదల) కంటే త్వరితంగా సంభవించాయి. 2000-05 తో పోల్చినప్పుడు సుమారు 1 మిలియన్ పిల్లల మరణాలను భారతదేశం నివారించగలిగిందని ఈ త్వరిత తగ్గుదలలు సూచిస్తాయి.

**వివరణ: 2030 నాటికి** చిన్నపిల్లల మారణ రేటులలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి, భారతదేశం 1-59 నెలల పిల్లల మరణ రేటు యొక్క విక్షేప మార్గాన్ని అలాగే నిర్వహించబడాలి మరియు ప్రసూతి మరణాల రేటులలోని తగ్గుదలలను 2015 నుండి మరింతగా పెంచాలి (వార్షికంగా >5% కు). ఈ ఆచరణ 1-59 నెలల పిల్లలలో న్యుమోనియా, అతిసారం, మలేరియా మరియు తట్టుల నుండి సంభవించు చిన్నపిల్లల మరణాల రేటును తగ్గించుటలో నిరంతర పురోగతి సాధ్యమవుతుంది. జన్మత: తకువ బరువున్న అంశాలలో అదనపు శ్రద్ధ అవసరం.